# ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

■ భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 16 : ప్రజావాణిలో ప్రజలు ఇస్తున్న అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వివిధ సమస్యల పరిష్కారం కోసం 36 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పరిష్కరించిన వాటి వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని, ఒకవేళ తిరస్కరణకు గురైతే పూర్తి వివరాలను సంబంధిత అభ్యర్థికి తెలపాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

## చాకలి ఎస్సీ సాధన సమితి మండల కమిటీ ఎన్నిక

కృష్ణకాలనీ, అక్టోబర్ 16 : చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్త కొండ లక్ష్మి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు గోపరాజు సాంబలక్ష్మి, ప్రధాన కార్యదర్శి వావిల్ల స్వామి ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జంగపల్లి సర్వేశం, టౌన్ మహిళా అధ్యక్షురాలుగా అడ్లూరి జయ ఎన్నిక కాగా, వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్వేశం మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పని చేస్తూ, సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సభ్యులు రమేశ్, శేఖర్, స్వామి, రాములు, చంద్రన్న, కోమల, రాజయ్య, భద్రయ్య, రాజేశం, వీరక్క, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.


నియామక పత్రం ఇస్తున్న నేతలు

## పశువులకు వైద్య పరీక్షలు

గణపురం, అక్టోబర్ 16 : మండలంలోని అప్పయ్యపల్లి గ్రామంలో పశువుల్లో గర్భకోశ వ్యాధులకు సంబంధించి మండల పశువైద్యాధికారి శ్రీకాంత్ పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదముందని, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో 106 పశువులకు వైద్య సేవలందించామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఐలుమల్లు, గోపాలమిత్రలు సురేందర్, దామోదర్, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న లక్ష్మీ నరసింహారావు

## చికిత్స పొందుతూ తాత్కాలిక ఉద్యోగి మృతి

### ఆర్థిక సాయం అందజేసిన భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్

గణపురం, అక్టోబర్ 16 : మండలంలోని అప్పయ్యపల్లి జీపీ పరిధిలోని మోరంచవాగు వద్ద ఆదివారం విద్యుత్ స్తంభంపై మరమ్మతు పనులు చేస్తూ కరెంట్ షాక్‌కు గురైన తాత్కాలిక ఉద్యోగి జనగాని కిరణ్ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు సోమవారం కిరణ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, ఐలోని రాంచంద్రారెడ్డి, వడ్లకొండ నారాయణ, గాజర్ల చింటు, హఫీజ్ తదితరులు ఉన్నారు.

## సకల జనుల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

గణపురం, అక్టోబర్ 16 : రాష్ట్రంలోని సకలజనుల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్బండ వర్గాలకు కొండంత అండగా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉందన్నారు. ప్రస్తుతం కొనసాగిస్తున్న పథకాల పరిధిని పెంచుతూ, లబ్ధిదారులకు మరింత మేలు జరిగేలా పలు అంశాలను మేనిఫెస్టోలో పొందుపరచడంపై హర్షం వ్యక్తం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా వంటి పథకాల వల్ల రైతులంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని అన్నారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో మూడో సారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

## పత్తిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

రేగొండ, అక్టోబర్ 16 : పత్తి పంట సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడి పొందాలని మండల వ్యవసాయ అధికారి వాసుదేవరెడ్డి రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని రామన్నగూడెం తండాలో పత్తి పంటలను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంటలో ప్రస్తుతం ఎరుపు రంగు వస్తుందని, రసాయనిక మందుల వాడకం తగ్గించి సేంద్రియ విధానాన్ని అవలంబించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బీకే నాయక్, రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

గణపురం, అక్టోబర్ 16 : శాసన సభ ఎన్నికలు సజావుగా జరిగేలా మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని గణపురం తహసీల్దార్ సాయిని సతీశ్ కుమార్ అన్నారు. సోమవారం తహసీల్ కార్యాలయంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో లెక్కల అరుంధతి, ఎస్సై సాంబమూర్తితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా రాజకీయ పార్టీలు ఈసీ ఆదేశాల మేరకు నడుచుకోవాలని, గ్రామాల్లో శాంతి భద్రతలకు భంగం కలుగకుండా చూడాలన్నారు. అన్ని గ్రామాల్లో నిరంతరం నిఘా ఉంటుందని, మొబైల్ టీంలు నిరంతరం గస్తీ నిర్వహిస్తాయన్నారు. చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినా, బెదిరింపులకు పాల్పడినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. శాంతియుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా, ఓటింగ్ శాతాన్ని పెంచేలా అధికారులకు ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. సమావేశంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ సతీశ్ కుమార్

## బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మహదేవపూర్, అక్టోబర్ 16 : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ కార్యకర్తలకు సూచించారు. సోమవారం మండలంలోని ఎన్కపల్లిలో బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఎన్నికల సమయంలోనే గ్రామాలకు వచ్చే శ్రీధర్ బాబును నిలదీయాలన్నారు. పుట్ట మధన్న చొరవతోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, రానున్న ఎన్నికల్లో ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కిరణ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిష్టయ్య, నాయకులు మురుకుట్ల రాజు, వేల్పుల రంజిత్, ఎస్సీ సెల్ ప్రచార కార్యదర్శి తుంగ నిరంజన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కృష్ణకాలనీ, అక్టోబర్ 16 : భూపాలపల్లి మున్సిపాలిటీలోని 11వ వార్డు వేశాలపల్లికి చెందిన వేశాల రాజు అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం స్థానిక బీఆర్ఎస్ నాయకుడు జుమ్మలాల్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేసి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ 11వ వార్డు అధ్యక్షుడు దుండ్ర కుమార్ యాదవ్, అర్బన్ ఉపాధ్యక్షుడు మోతె రాజు, బీసీ సెల్ అధ్యక్షుడు కన్నం శ్రీనివాస్, నాయకులు పోలవేణి ప్రసాద్, జాగరి అజయ్, వేశాల రవీందర్, మేకల తిరుపతి, మోతె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం చేస్తున్న జుమ్మలాల్

## జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు

మహదేవపూర్, అక్టోబర్ 16 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ నర్సయ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చిన అనంతరం అధ్యాపకులతో కలిసి ఆడి పాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రప్పల్ల ప్రసాద్, అధ్యాపకులు సదాశివ్, సదానందం, సంధ్య, శ్వేత, నాగలక్ష్మి, లైబ్రేరియన్ విజయరామారావు, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


బతుకమ్మలతో అధ్యాపకులు, విద్యార్థినులు

## బాధిత కుటుంబాలకు పరామర్శ

మహదేవపూర్ (కాటారం), అక్టోబర్ 16 : కాటారం మండలంలోని దామరకుంటలో పల్లె రాజమ్మ, గంగాపురిలో గోనె పద్మ, మహదేవపూర్ మండల కేంద్రంలో డ్రైవర్ సుంకె మహేశ్ తల్లి వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా, సోమవారం మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట సర్పంచ్ శ్రీపతి బాపు, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీం ఖాన్, డైరెక్టర్ ఇబ్రహీం, నాయకులు కూరతోట శ్రీహరి, కడారి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న పుట్ట శైలజ


మహదేవపూర్ : పూజలు చేస్తున్న భక్తులు

## భక్తి శ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రి వేడుకలు

మహదేవపూర్, అక్టోబర్ 16 : మండల కేంద్రంలోని గర్భగౌరి ఆలయ ఆవరణలో, శివాజీ చౌక్, దుబ్బగూడెం లో భక్తి శ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను జరుపుకున్నారు. రెండో రోజైన సోమవారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమివ్వగా పెద్ద ఎత్తున మహిళ లు మంగళహారతులతో వచ్చి పూజలు చేశారు. పలు రకాల నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మోటం వెంకటేశ్వర్లు, నరసింహస్వామి, శ్రీనివాస్, రామకృష్ణ, కే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

VAAGDEVI COLLEGE OF ENGINEERING
Autonomous | Accredited by NAAC with 'A' Grade | JNTUH Recognised Research Centre
Private Un-Aided Non-Minority, Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH
Khammam Road, Bollikunta, Warangal-506 005, Telangana State
CET CODE: VAGE
ADMISSION NOTIFICATION - M.TECH
Spot Admissions for the A.Y. 2023-24
Interested candidates can attend the Spot Admissions in to the following M.Tech Specilizations with all original certificates and prescribed fee on 17.10.2023 by 10:30am.
Structural Engineering | Power Electronics
Power System Control & Automation | Thermal Engineering
VLSI System Design | Computer Science and Engineering
Note: Admissions will be made as per the Convener, TSPGECET-2023.
Date: 16.10.2023 Sd/- Principal
8886536969 www.vaagdevi.edu.in